ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 11TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 192 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 11 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 192 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## శబరిమల బంగారం మాయం ఘటన

**దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు**

**కేంద్రమంత్రి సురేశ్ గోపి సంచలన వ్యాఖ్యలు**

**తిరువనంతపురం,అక్టోబర్ 10 :** కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడంఇటీవల వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల

➤ మిగతా 2వ పేజిలో..

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

- ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం
- జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు



**హైదరాబాద్,అక్టోబర్ 10 :** అక్షరం న్యూస్)
జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్

➤ మిగతా 2వ పేజిలో..

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల.. సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**



**హైదరాబాద్, అక్టోబర్ 10** అక్షరం న్యూస్)
సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు..

➤ మిగతా 2వ పేజిలో..

## అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

**బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు.. కలసి పనిచేయాలని నిర్ణయం**

**హైదరాబాద్,అక్టోబర్10** అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా?

➤ మిగతా 2వ పేజిలో..

## నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

**తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు**

**నోబెల్ పురస్కారం పొందిన వెనిజులా నాయిక మరియా కొరీనా మచాడో**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10** అక్షరం న్యూస్)
ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం

➤ మిగతా 2వ పేజిలో..

## హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

- మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సిఎం
- హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్టోబర్10** అక్షరం న్యూస్)
హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల

➤ మిగతా 2వ పేజిలో..

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

**5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు.. భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**




**హైదరాబాద్,అక్టోబర్10 :**
హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని

➤ మిగతా 2వ పేజిలో..

## కళ్లు చెదిరేలా ఆస్తులు..రిటైర్డ్ ఇంజనీర్

**తనిఖీల్లో భారీగా నగదు, బంగారం పట్టివేత**

**భోపాల్,అక్టోబర్10 :** మధ్యప్రదేశ్‌లో పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఇంజినీర్ సంపద చూసి అధికారులే అవాక్కయ్యారు. లోకాయుక్త అధికారులు ఆయన ఇళ్లల్లో సోదాలకు వెళ్లగా.. నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం, వెండి లభించాయి. ఇక ఆయన ఫామ్‌హౌస్‌లో దొరికిన 17 టన్నుల తేనెను చూసి వారు ఆశ్చర్యపోయారు. భోపాల్‌లో ప్రజా పనుల విభాగంలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్ అయిన జీపీ మెహ్రా లగ్జరీ లైఫ్‌స్టైల్ చూసి అతా ముక్కున వేసేసుకున్నారు. ఓ అప్రకటిత ఆస్తుల వ్యవహారంలో తీగ లాగితే.. మెహ్రా బండారం బయటపడిందని ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు చేస్తుండగా జీపీ మెహ్రా పేరు వినిపించింది. దీంతో అధికారులు ఆయనపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే భోపాల్, నర్మదాపురంలోని మెహ్రా నివాసాల్లో లోకాయుక్త అధికారులు తనిఖీలు చేపట్టారు. నలుగురు డీఎస్పీ ర్యాంక్ అధికారుల నేతృత్వంలో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. మణిపురంలోని మెహ్రా నివాసంలో అధికారులు 8.79లక్షల నగదు, రూ.50లక్షల విలువ చేసే ఆభరణాలు, రూ.56లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఇక, దనా పానీలో మెహ్రాకు

➤ మిగతా 2వ పేజిలో..

## దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

**సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10:** ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు

➤ మిగతా 2వ పేజిలో..

## నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

**తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు**

**నోబెల్ పురస్కారం పొందిన వెనిజులా నాయిక మరియా కోరీనా మచాడో**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10 :** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

## నోబెల్ శాంతి పురస్కార ఎంపికలో లోపాలు

**రాజకీయ వివక్ష చూపారని వైట్‌హౌజ్ విమర్శలు**

**వాషింగ్టన్,అక్టోబర్ 10** : నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరలేదు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారానికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనాను ఎంపిక చేసినట్లు శుక్రవారం అకాడమీ ప్రకటించింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం స్పందించింది. ఈ పురస్కార విజేత ఎంపికలో రాజకీయ వివక్ష చూపించారని విమర్శించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుయెంగ్ మాట్లాడారు. 'నోబెల్ కమిటీ మరోసారి శాంతి స్థాపన కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ శాంతి కోసం నిజమైన నిబద్ధత చూపించిన వారిని పక్కనబెట్టి రాజకీయ వివక్షను ప్రదర్శించింది. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను ఆపేందుకు తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. శాంతి ఒప్పందాల తో ప్రాణాలు నిలబెడుతారు. ఆయన మానవతావాది. తన సంకల్ప శక్తితో పర్వతాలను కదిలించే ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరని చుయెంగ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు ట్రంప్‌నకు మద్దతిచ్చే 'మాగా వాయిస్' కూడా తన ఎక్స్ ఖాతాలో దీనిపై స్పందించింది. నోబెల్ శాంతి బహుమతి ఓ జోక్‌గా మారింది. తెలివి ఉన్నవారు ఎవరైనా ట్రంప్‌నకే నోబెల్ రావాల్సిందని అనుకుంటారని విమర్శలు గుప్పించింది. ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కల ఈనాటిది కాదు. గతంలోనూ చాలా సార్లు ఆయన తన ఆకాంక్షను బయటపెట్టారు. అయిత, రెండోదఫా అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు నోబెల్ వచ్చి తీరాల్సిందే అన్న స్థాయిలో ప్రచారం చేసుకున్నారు. ఎన్నో యుద్ధాలను ఆపానని, ప్రపంచ శాంతిని కోరుకుంటున్న తనకు ఇచ్చి తీరాల్సిందేనంటూ బహిరంగ ప్రకటనలు ఇచ్చారు. తాను ఎన్ని మంచి పనులు చేసినా.. నోబెల్ మాత్రం ఇవ్వరంటూ ఓ సందర్భంలో అక్కసు కూడా వెళ్లగక్కారు. అయితే, ట్రంప్ మాటలను నోబెల్ అకాడమీ పరిగణనలోకి తీసుకోలేదు.

## త్రిష పెళ్లిపై మరోమారు ర్యూమర్స్

**హనీమూన్ కూడా ప్లాన్ చేశారా అంటూ..ఇన్÷-స్టాలో పోస్ట్**

చెన్నై,అక్టోబర్ 10 : చిత్ర పరిశ్రమలో వివాహం కాని హీరోయిన్‌ల జాబితాలో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో మరోసారి ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చండీగఢ్‌కు చెందిన వ్యాపారవేత్తను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో త్రిష కాస్త ఘాటుగానే స్పందిస్తూ.. ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. దీంతో ఆమె పెళ్లి చేసుకోవట్లేదని చెప్పకనే చెప్పారు. 2015లో త్రిషకు వ్యాపారవేత్త వరుణ్ మణియన్‌తో నిశ్చితార్థం జరిగింది. అయితే, అది పెళ్లివరకూ వెళ్లలేదు. కొన్ని కారణాల వల్ల ఇరువురు ఆ నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత మళ్లీ కెరీర్‌పై దృష్టి పెట్టిన త్రిష వరుసగా సినిమాలు చేస్తూ వచ్చారు. ఈ ఏడాది ఐడెంటిటీ, విదాయుమురిచ్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ, థగ్‌లైఫ్ వంటి చిత్రాల్లో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'కరుప్పు', 'విశ్వంభర' చిత్రాలు చేస్తున్నారు.

## వసతిగృహంలో బాలురకు అస్వస్థత

**ఆస్పత్రిలో పరామర్శించిన మంత్రి సవిత**

**గుంటూరు,అక్టోబర్ 10** పెదనందిపాడు మండలంలోని అన్నపర్రు బీసీ బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సవిత పరామర్శించారు. విషయం తెలియగానే అధికారులు అప్రమత్తమై విద్యార్థులకు సత్వరమే వైద్యం అందించే ఏర్పాట్లు చేశారన్నారు. 17 మంది కోలుకొని ఇళ్లకు వెళ్లిపోయారని, పెదనందిపాడులో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని వివరించారు. జ్వరంతో బాధపడుతున్న 16 మందిని జీజీహెచ్‌కు తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. ఘటనపై విచారణ జరుపు తున్నామని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. హాస్టల్లో సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. రాత్రి సమయంలో వసతి గృహంలో ఉండాల్సిన వా÷-డ్గ÷న్ లేరని.. అయినా సిబ్బంది స్పందించారని పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు.

## హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

**మొదటిపేజీ తరువాయి..** పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

**మొదటిపేజీ తరువాయి..** భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

## కళ్లు చెదిరేలా ఆస్తులు రిటైర్ట్ ఇంజనీర్

**మొదటిపేజీ తరువాయి..** ఓ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఉంది. అందులో అధికారులు తనిఖీలు చేయగా.. భారీగా నోట్ల కట్టలు, రూ.3 కోట్ల విలువ చేసే రూ.2.6 కిలోల బంగారం, 5.5 కిలోల వెండిని గుర్తించినట్లు సదరు కథనం పేర్కొంది. నర్మదాపురంలో మెహ్రాకు చెందిన ఫామ్‌హౌస్‌కు వెళ్లగా కళ్లుచెదిరే ఆయన విలాసాలు చూసి అధికారులు కంగుతిన్నారు. ప్రైవేటు సామ్రాజ్యాన్ని తలపించేలా ఆ వ్యవసాయ క్షేత్రంలో 32 అధునాతన కాటేజీలు నిర్మాణ దశలో ఉన్నాయి. మరో ఏడు కాటేజీలను పూర్తిచేశారు. మధ్యలో చెరువు, గోశాల, ఆలయం, నాలుగు లగ్జరీ కార్లు కన్పించాయి. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఆయన ఫామ్‌హౌస్ నుంచి 17 టన్నుల తేనెను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనుమతి లేకుండా ఆయన తేనె సాగు చేస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆయన ఆస్తుల లెక్కింపు కొనసాగుతోందని, మెహ్రా సంపద రూ.వందల కోట్లలో ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆయన బ్యాంకు రికార్డులు, డిజిటల్÷ల్లైను ఫోరెన్సిక్ బృందాలు తనిఖీ చేస్తున్నాయి. మెహ్రా బినామీ పెట్టుబడుల పైనా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

**మొదటిపేజీ తరువాయి..** పర్యావరణ హితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**మొదటిపేజీ తరువాయి..** అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

## శబరిమల బంగారం మాయం ఘటన

**దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు**

**కేంద్రమంత్రి సురేశ్ గోపి సంచలన వ్యాఖ్యలు**

**తిరువనంతపురం,అక్టోబర్ 10 :** కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడంఇటీవల వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఎదురైన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు.

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. ఆడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

## అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

**మొదటిపేజీ తరువాయి..** అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నేను చాలా సీనియర్ నేతను. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం అని అంజన్‌కుమార్ అన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేయాలని భావించారని.. అధిష్ఠానం వేరేవాళ్లకు టికెట్ కేటాయించిందన్నారు. కరోనా సమయంలో అంజన్‌కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని.. ఆయన కూడా కరోనా బారిన పడ్డారని చెప్పారు. నగరంలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, అంజన్ సారథ్యంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉప ఎన్నికలో అందరం కలిసి పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు.

## నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

**మొదటిపేజీ తరువాయి..** వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

## బ్రిటన్ మాజీ ప్రధాని రిషీ సునాక్ కొత్త అవతారం

**లండన్,అక్టోబర్ 10 :** భారత సంతతికి చెందిన బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ తాజాగా మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియమితులయ్యారు. మైక్రోసాఫ్ట్‌తో పాటు ఏఐ సంస్థ ఆంత్రొపిక్‌కు కూడా ఆయన సలహాదారుగా వ్యవహరించనున్నారు. ఏఐ రంగంలో రెండు సంస్థలకు మార్గనిర్దేశనం చేసినందుకు గానూ పారితోషికం కూడా తీసుకోనున్నారు. బ్రిటన్ ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత.. టెక్ రంగంవైపు రిషి సునాక్ మళ్లడం ఇదే తొలిసారి. ఇక రిషి సునాక్ నియామకానికి బ్రిటన్‌కు చెందిన అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ (ఏసీఓబీఏ) అనుమతించింది. బ్రిటన్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన 2023లో ఏఐ భద్రతకు సంబంధించి గ్లోబల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇక బ్రిటన్ ప్రధానిగా సేవలందించినందుకు రిషి సునాక్ విధులకు సంబంధించి ఏసీఓబీఏ పలు నిబంధనలు విధించింది. వీటి ప్రకారం, ఆయన మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్ తరఫున బ్రిటన్ ప్రభుత్వంతో చర్చలు, లాబీయింగ్ వంటివి చేయకూడదు. బ్రిటన్ ప్రధానిగా చేసిన సమయంలో తనకు తెలిసిన కీలక సమాచారాన్ని ప్రస్తుత విధుల్లో వినియోగించకూడదు. బ్రిటన్ ప్రభుత్వ పరిధిలోని మైక్రోసాఫ్ట్ లేదా ఆంత్రోపిక్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. బ్రిటన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించిన వారు ప్రైవేటు రంగంలోకి ప్రవేశించినప్పుడు ఎలాంటి చిక్కులు రాకుండా ప్రభుత్వం ఈ నిబంధనలను రూపొందించింది.

## ధర్నా చేసిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

**పోలీసులపై చర్యలకు మానవహక్కుల కమిషన్ ఆదేశం**

**నల్గొండ,అక్టోబర్ 10 :** దామరచర్ల మండలం వాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యూరియా కోసం ధర్నా చేసినందుకు గిరిజన రైతు సాయి సిద్దును పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన విషయం తెలిసిందే. అయితే అతనిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, సాయి సిద్దు భార్యను కులం పేరుతో దూషించారని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సామాజికవేత్త రేవంత్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ పోలీసులపై చర్యలు తీసుకుంది. సాయి సిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.

## ఎం సిపిఐయు,ఏఐసిటియుల ఆధ్వర్యంలో నిరసన



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 10/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్లో ఎం సి పి ఐ యు- ఏఐసిటియుల ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ఎంతో ఆర్భాటంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతుందని ఆ దిశగా రిజర్వేషన్లు కేటాయింపులు చేసినామని జీవో నెంబర్ తొమ్మిదిని తీసుకొచ్చినామని సామాజికంగా రాజకీయంగా బీసీలు ముందు బాగానే ఉంటారని అనుకుంటూనే కాలయాపన చేసుకుంటూ హైకోర్టు స్టే రావడానికి కారణభూతమైనదని ఆయన అన్నారు.42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేరిస్తేనే రక్షణగా ఉంటుందని ఎం సిపిఐ యు పార్టీ నుండి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఇవేమీ పట్టని ప్రభుత్వం ఒంటెద్దు పోకడకు అగ్ర కులాల కుట్ర ఫలితం తోడై బీసీలకు అన్యాయం జరుగుతుందని ఇది సహించరానిదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయాలు చేయాలని ఆయన అన్నారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: రమణ బోయిన సురేష్, మాచర్ల వెంకన్న, నేరడ వీరస్వామి, గుగులోతు రాజు ,ఐలయ్య, సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన 3వ వార్డు ప్రజలు..



కరీంనగర్/జమ్మికుంట/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లె మూడవ వార్డులో గత కొద్ది సంవత్సరాలుగా ముస్లింల పవిత్రమైన గ్యారిమి షరీఫ్ జెండా పండుగను రామన్న పల్లె సర్వే నెంబర్ 393,లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ పండుగలో ముస్లిం మైనార్టీలే కాకుండా మూడవ వార్డు రామన్న పల్లె ప్రజలు కూడా భక్తిశ్రద్ధలతో పాల్గొంటుంటారు. ఇట్టి గ్యారిమీ షరీఫ్ జెండా పండుగ కొరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుండే క్రమంలో కనీస సౌకర్యాలు చుట్టూ ప్రహరీ గోడ,గద్దెలు, టైల్స్, హైమాస్క్ లైట్లు, సీసీ రోడ్డు,వంటి నిర్మాణాలు చేపట్టాలని, రామనపల్లె మూడవ వార్డు ప్రజలు మరియు ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు ప్రభుత్వం తరఫున కనీస సౌకర్యాలు అందించాలని వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా ఎన్నో వినతి పత్రాలు అందించినప్పటికీ అధికారులు అభివృద్ధికి తోడ్పడలేదని ఇకనైనా మాపై దయతో కనీస సౌకర్యాలు కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రవీందర్ రామన్న పల్లె మూడో వార్డు ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాంతం రిజర్వేషన్ పై బీసీ ఐక్యవేదిక నిరసన

- పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ నాయకులు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ : బీసీ రిజర్వేషన్ల అంశంపై, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపుమేరకు, భద్రాచలం బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో 42 శాంతం బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా... బిల్లును పటిష్టంగా తయారుచేసి అమలుపరిచే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని వారు డిమాండ్ చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత బీసీల కొరకు ఏ విధంగా రిజర్వేషన్ తీసుకువచ్చారో గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లపై బి ఆర్ ఎస్ పార్టీకి, బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమానికి వివిధ కులాలకు సంబంధించిన బీసీ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ పోటీ

- కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్. మారెపల్లి మొగిలయ్య.




కరీంనగర్/ హుజురాబాద్/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అన్ని జెడ్పీటీసీ, ఎంపిటిసి, స్థానాల్లో పోటీ చేస్తుందని బి ఎస్ పి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మారపెల్లి మొగిలయ్య ప్రకటనలో తెలిపారు.మన్యవార్ కాన్షీరం 19 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ. మొగులయ్య మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే వచ్చిన ఫలితాల అనంతరం గతంలో అసెంబ్లీలో తీర్మానం చేసినటువంటి కేసీఆర్ ఈ రాష్ట్రంలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారని చెబుతూ వారి జనాభా నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్ లు పెంచాలని ఆరోజు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడితే అమలు కాలేదు. రాష్ట్రంలో అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తా అని చెప్పి మళ్ళీ అసెంబ్లీ లో తీర్మానం చేశారు.హైకోర్టులో మరో వర్గం ఈ రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా పిటిషన్ వేస్తే గురువారం రోజున హైకోర్టు స్టే ఇచ్చిందని అన్నారు. బహుజనులారా ఈ రాష్ట్రంలో ఆధిపత్య పార్టీలు అయినటువంటి కాంగ్రెస్, బిఅరెస్, బీజెపి బహుజనులను మోసం చేస్తూనే ఉన్నారు. వాళ్ళకి కావాల్సిన వాటాను సరైన సమయంలో ఇవ్వలేకపోక వాళ్ళ ఓటు బ్యాంకు కోసమే తాపత్రయం పడుతున్నారు తప్పా ,వాళ్ళు అభివృద్ధికి ఏనాడూ ఈ రాజకీయ పార్టీలు పట్టడం కట్టలేదు.ఒకవేళ రిజర్వేషన్లు గనుక అమలు కాకపోతే మా పార్టీ తరఫున 42 శాతం సీట్లు కేటాయిస్తాను అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుజనుకు మాట ఇచ్చిన విధంగా మాట తప్పకుండా రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో ఆయా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల రాష్ట్ర చరిత్రలో ఏనాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి బీసీ కాలేదన్నారు.కాబట్టి ఆ రాజకీయ పార్టీలను పక్కనపెట్టి మన ఇల్లు సొంత ఇల్లు అయినటువంటి బహుజన సమాజ్ పార్టీలోకి రండి మీరు కలలు కన్నా కళలనుపార్టీ ద్వారా నెరవేర్చుకోవాలన్నారు.ఎందుకంటే ఆ పార్టీలో బీసీ ల నాయకుల పప్పులు ఉడకవ్ అన్నారు.బహుజనలారా ఈ రాష్ట్రంలోని మీరందరూ ఏకతాటిపై నిలబడి బహుజన సమాజ్ పార్టీ లోకి మన ఇంటిలోకి తీసుకురావాలని బహుజనలం దేశానికి రాజులు కావాలని మొగులయ్య కోరారు.

# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్
- వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్..
- ప్రజలకు మరింత సేవలతో పాటు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన.
- గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు.




కరీంనగర్/వీణవంక/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.




### బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..ప్రణవ్

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కోట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు...

### కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## సంద రాజమల్లు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ బిజెపి నాయకులు ఈటల రాజేందర్



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరధిలోనిమోత్కులగూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు సంద మహేందర్ తండ్రి సంద రాజమల్లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎంపీ బిజెపి నాయకులు రాజేందర్, సంద రాజమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. సంద రాజమల్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఉడుగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నపనేని మోహన్ హై స్కూల్‌లో సేవా కార్యక్రమం

- ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్10/ అక్షరం న్యూస్ : నన్నపనేని మోహన్ హై స్కూల్‌లో, నన్నపనేని మోహన్ మరియు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులకు షూ, టై, బెల్ట్ మరియు బ్యాడ్జ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరై విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించి భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- **సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్**

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్) శుక్రవారం

ఓదెల మండలంలో. పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ . విద్యార్థిని విద్యార్థులు చదువుకున్న ప్రాముఖ్యతను, చదువులో ఎలా రాణించాలి, చదువుకుంటే సాధించే విజయాల గురించి వివరిస్తూ సైన్సు,చట్టం పై ,న్యాయ సూత్రాలను. పాటించాలని అది జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఉండాలని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మొబైల్ ని జాగ్రత్తగా వాడాలన్నారు. అంతేకాక ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించి,సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి చదువుతోటే తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందని అదే మనం ఇచ్చే తల్లిదండ్రులకు పెద్ద వరమని అన్నారు ఏదన్నా సమస్య ఏర్పడినప్పుడు నిదానంగా ఆలోచన చేసి పరిష్కార మార్గం ఆలోచన చేయాలని అంతేకానీ క్షణికావేశంలో తొందరపడితే చాలా



నష్టం జరుగుతుందని అలాంటి నష్టం జరగకుండా నిదానంగా సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు అదేవిధంగా పాఠశాలలో ప్రతి విద్యార్థి మంచి పూల మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని అది ఒక తీపి జ్ఞాపకం అని దాన్ని చూసినప్పుడల్లా పలాన బ్యాచి ఈ పూల మొక్కల ను నాటారని అది ఒక జ్ఞాపకం గా మిగిలిపోతుందని అదేకాక పాఠశాల ఆవరణం మంచి పూలవనంగా గుర్తుండి పోతుందని అన్నారు ప్రతి ఒక్కరు దీనిపై శ్రద్ధచూపి పాఠశాలలో పూల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు



**పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ**

జీవిత లక్ష్యం కలిగి నాణ్యమైన విద్యను నేర్చుకోవాలని కోరారు. ఆటలు ఆడడం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.అదేవిధంగా విద్యార్థులు మైనర్లు మోటార్ సైకిల్ నడపరాదని అదేవిధంగా మొబైల్లో రీలు చూసి తమ జీవితాలను అంధకారం చేసుకోకూడదని ఉపాధ్యాయులు చెప్పిన బాటలో నడిచి తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అంతేకానీ చెడు మార్గంలో వెళ్లి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయొద్దని గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు వాటి పట్ల విద్యార్థినీ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అనుమానం వస్తే సమాచారం పోలీసులకి అందించాలని అన్నారు

**మండల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ**

రోజు పిల్లలు క్రమం తప్పకుండా బడికి రావాలని లక్ష్యం కలిగి ఉండాలని యూనిఫాంలో ధరించి పుస్తక పఠనం చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్స్ మరియు అడ్వకేట్స్ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

# దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ

- భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి
- ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం,సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10 /అక్షరం న్యూస్ : దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....



### మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...

ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

### ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

### భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

### అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.



### రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.

ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణంతిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు.ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది ఆకోజు సునీల్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ :

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్పందించిన భద్రాచలం మండలం బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ

బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది.తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాళ్టికి వాయిదా వేయించి%% ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది.అలాగే, ఆయన మరింతగా పేర్కొంటూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైంది. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంది అన్నారు.అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆకోజు సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 10/ అక్షరం న్యూస్ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు టి ఏ పి ఆర్ పి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ మరియు భద్రాచలం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో బ్యానరు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో నిరసన తెలియ జే శారు. అనంతరం సమస్యలతో కూడిన రెండు మెమోరాండం లను భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీమృణాల్ శ్రేష్ఠగారిని కలిసి భారత రాష్ట్రపతి శ్రీమతి ముర్ము కి మరియు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని . కోరుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కి ఈ రెండు మెమోరాండములు పంపించవలసినదిగా కోరుతూ సమర్పించడం అయినది. అనంతరం జరిగిన నిరసన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు గార్లు మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో, మరియు డివిజన్ కేంద్రాలలోనిరసనలు చేసి మెమొరాండాలు పంపించవలసినదిగా తెలంగాణఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు ఈనాడు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు టెలికాం జిల్లా నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు నిర్మలానందం. నాయుడు రామారావు. ఐటీసీ నాయకులు అజయ్ ఆర్టీసీ నుండి మురళీకృష్ణ. జిసిసి నుండి పి.కోటేశ్వరరావు మరియు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లనాయకులు సుబ్బయ్య చౌదరి. పంపన సత్యనారాయణ. ఎస్ రాజబాబు. జి మురళీకృష్ణ. నాళం సత్యనారాయణ. ఏ ఎస్ ఐ .బి. నరసింహారావు. వి రాంబాబు తదితరులు ఈ నిరసన కార్యక్రమములో పాల్గొన్నారు

## గ్రూప్ 2 లో ఎం పీ ఓ గా ఉద్యోగం



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్)

ఇటీవల గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించి ఎంపీవోగా ఎంపికైన పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామానికి చెందిన పిట్టల సాగర్ పద్మ దంపతుల కుమారుడు పిట్టల పవన్ కుమార్ ను అభినందించిన పిట్టల ఎల్లయ్య పల్లె మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్

ఈ సందర్భంగా పిట్టల రవికుమార్ మాట్లాడుతూ పవన్ కుమార్ విజయంతో పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామానికి కాక మండలానికి ఒక మంచి పేరు ప్రఖ్యాత నెలకొందని పవన్ కుమార్ తల్లిదండ్రులకు మంచి గౌరవం లభించిందని పవన్ కుమార్ స్ఫూర్తితో గ్రామం యువత ఆదర్శంగా తీసుకొని గ్రామానికి కాకుండా మండలానికి జిల్లానికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా పవన్ కుమార్ ఎంపీ ఓ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని పవన్ కుమార్ కు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు అని తెలియజేశారు

## ట్రేడ్ లైసెన్స్ లేకుండా సీజనల్ వ్యాపారాలు చేపడితే కఠిన చర్యలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ట్రేడ్ లైసెన్స్ లేకుండా సీజనల్ వ్యాపార విక్రయాలు చేపడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు .తాత్కాలిక కాల వ్యవధికి నిర్వహించే వ్యాపారాలు , టపాకాయల అమ్మకాలు , ఉన్ని దుస్తుల విక్రయాలకు కూడా ఆన్ లైన్ లో తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉందని తెలిపారు . ఆన్ లైన్ లో మున్సిపల్ వెబ్ సైట్ %ష్ట్ జూం://వఎబఅఆషఆజూఖశ్రీ్.వశ్రీఖఅస్త్రఖఅఖ.స్త్రశీజ.ఆఅ% సందర్శించి దుకాణం వివరాలు , కొలతలు నమోదు చేసి ఫోటో అప్ లోడ్ చేసిన తరువాత జనరేట్ అయిన బిల్లు చెల్లిస్తే తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు . ట్రేడ్ లైసెన్స్ జారీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నందున సీజనల్ వ్యాపారాలు చేసే వారు కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా నేరుగా ఆన్ లైన్ లోనే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి.

- నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం
- రాజ్యాంగ మూలాలు కాపాడే బాధ్యత యువతపై ఉంది
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/10 అక్టోబర్/ అక్షరం న్యూస్: అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గావాయ్ అడ్వకేట్ రాజేష్ కిషోర్ వేసిన పిల్ పై ప్రసంగిస్తూ కాజురాహు లోని ఆలయ విషయం, భారత పురావస్తు శాఖ (ఆర్కియాజికల్ ) సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో ఉంటుందని మీరు సుప్రీంకోర్టు గుమ్మం కట్టే బదులు అక్కడికి వెళ్తే బాగుంటుందని సూచించారు. అందుకు ఆగ్రహించిన మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ సనాతన ధర్మం జోలికి వస్తే ఈ దేశం సహించబోదని నినాదాలు చేస్తూ తన బూటు తో సిజేఐ పై దాడి చేయడానికి ప్రయత్నించగా మార్షల్ అడ్డుకోవడం జరిగిందన్నారు భారత దేశ న్యాయ చరిత్రలో చీకటి అధ్యాయమని పేర్కొన్నారు దళిత జాతికి చెందిన జస్టిస్ గవాయిపై దాడి చేసిన సీనియర్ న్యాయవాది మతోన్మాది రాజేష్ కిషోర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి తక్షణమే బహిష్కరించి నాన్బెలబుల్ కేస్ పెట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఇది కేవలం జస్టిస్ గవాయ్పైపే జరిగిన దాడి మాత్రమే కాదని భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యుమ్, ఉపేందర్, బపేష్,చంద్రగిరి ప్రసాద్,రసూల్ పాషా, జావీద్,రణధీర్,కొచ్చెర్ల రాకేష్, ఎస్ కే, నాదీమ్, ఇర్ఫాన్, అజయ్, రవి,చింటూ,నవారాక్, టీంకు, తదితరులు పాల్గొన్నారు.

## పౌరులు కోరిన సమాచారాన్ని జవాబుదారితనంతో అందజేయాలి




జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
స్నేహ పూర్వక%శీ%గా వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఈ నెల 5 నుండి 12 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు పురస్కరించు కొని సమాచార హక్కు చట్టం -2005 పై రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది జవాబుదారీ తనంతో భాద్యతాయుతంగా వ్యవహరిస్తూ ఆర్ టి ఐ ప్రకారం కోరిన సమాచారాన్ని పారదర్శకంగా ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ , సమాచారాన్ని సకాలంలో అందిస్తామ ని , స్వచ్ఛందంగా సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తామని , పని తీరులో పారదర్శకతను , జవాబుదారీ తనాన్ని పాటిస్తామని సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సంధర్భంగా రోడ్లు భవనాల శాఖ జగిత్యాల డివిజన్ సూపరిండెంట్ , ఆర్ టి ఐ రీసోర్స్ పర్సన్ కిషన్ సమాచార హక్కు చట్టం %-% 2005 లో పేర్కొన్న వివిధ అంశాల పై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు , ఎ సి పి శ్రీ హరి , ఆర్ ఓ ఆంజనేయులు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక . మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మెరుగైన ప్రభుత్వ పాలన జరగాలంటే

# సమాచార హక్కు చట్టం ద్వారా సాధ్యమవుతుంది

- **రిటైర్డ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటా దేవదానం .**



భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం/ అక్టోబర్ 10 /అక్షరం న్యూస్ : ఐటిడిఏ సమావేశం మందిరంలో సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా నివసిస్తున్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం అని, ఐటీడీఏ పరిధిలో ఎక్కువ శాతం అమాయకులైన గిరిజనులు వివిధ సంక్షేమ పథకాల కొరకు ఐటీడీఏ ద్వారా లబ్ధి పొందడానికి అర్జీలు పెట్టుకుంటారని కానీ వారికి న్యాయం జరగని పక్షంలో ఆర్టిఐ చట్టం ద్వారా సమాచారం అడగడం వారికి హక్కు ఉందని అందుకు సంబంధిత అధికారులు వారు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో తప్పకుండా అందించి ప్రతి గిరిజనుడికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఆర్టిఐ చట్టాన్ని1946లో ఐక్యరాజ్య సమితి సమాచారాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిందని, ప్రజాస్వామ్యంలో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు సక్రమ పద్ధతిలో జరుగుతున్నది లేనిది ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ఐటిడిఏ కార్యాలయంలోని అన్ని విభాగాలలో సమాచార హక్కు చట్టం పనితీరు చాలా బాగుందని అన్నారు.ఆర్టిఐ చట్టం ప్రజలను ప్రజాస్వామ్యంలో భాగం చేస్తున్నదని అనేక అనుభవాల తర్వాత 2005లో ఆర్టిఐ చట్టం వచ్చిందని అవినీతిని తగ్గించేందుకు ఉపయోగపడే చట్టమని అన్నారు. ఈ చట్టం కేవలం సమాచారం తెలుసుకోవడానికే కాక పనులు, రికార్డులు, సంబందిత డాక్యుమెంట్లను తనఖీ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతున్న పనులను ప్రజలు పర్యవేక్షించే సాధికారతను కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, ఎస్ ఓ ఉదయభాస్కర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి ఎం జి సి సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్ టి ఆర్ డిటీ నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి,

# నిజాయితీ, కమిట్మెంట్ లేక చేతులు ఎత్తేసింది

- **ఒడేళ్లు అయినా ఎన్నికలు జరగలేదు.**
- **ఆరు నెలల్లోనే 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతామని చెప్పారు.**
- **ఏం మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారు.**
- **బిజెపి నాయకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:
కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి నిజాయితీ కమిట్మెంట్ లేక ఎలక్షన్లను వాయిదా వేసుకుంటూ బీసీ రిజర్వేషన్లను అడ్డం పెట్టుకొని చేతులెత్తేసిందని మల్కాజ్గిరి ఎంపీ బిజెపి నాయకులు ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం రోజున హుజురాబాద్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన రాజేందర్ మాట్లాడుతూఇప్పటికైనా ఈ ప్రభుత్వం వంచనకు పాల్పడకుండా, మోసం చేయకుండా, దగా చేయకుండా, 42 శాతంతో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

**నాకు పదవుల కంటే కూడా ప్రజలు ముఖ్యం.**

ప్రజల సమస్యల పరిష్కారం ముఖ్యం.
ఆపదలో ఉన్నప్పుడు అండగా ఉండటం ముఖ్యం అని భావించేవాణ్ణి. అడ్జస్ట్ అయ్యేది ఉంటే కేసీఆర్ దగ్గరే ఉండేవాడిని కదా. ఈటల రాజేందర్ అంటే నికార్సైన ఉద్యమ బిడ్డ. ఎక్కడ అన్యాయమున్న కొట్లాడే బిడ్డ. ఇది నేను బొందలోకి పోయినప్పుడే పోతది. తెలంగాణ చరిత్ర రాసినప్పుడు ఒక ఐదు పేజీల చరిత్ర నాది కూడా ఉంటుంది.25 ఏళ్లుగా నేను హుజురాబాద్ లో ఉన్నాము. కొత్తగా రాలేదు.ఇప్పటివరకు జరిగిన ఏ ఎన్నికల్లో ఆయన గెలుపు మాదే. సముద్రమంత బలగం ఇక్కడ నాకు ఉంది.నేను బిజెపిలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి.. 25 ఏళ్లుగా నాతోపాటుగా ఉన్న వాళ్ళని గెలిపించుకునే బాధ్యత నా మీద ఉంది, వారికి బీఫాంలో ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నాది అని అన్నారు.తెలంగాణలో 85 శాతం మంది బడుగు బలహీన వర్గాలు ఉన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్ చేసిన విధంగా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తుంది. అందుకోసమే బాజప్తా అసెంబ్లీలో, కౌన్సిల్లో మద్దతు ఇచ్చామని,కానీ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి, నిజాయితీ, కమిట్మెంట్ లేక ఇవాళ చేతులు ఎత్తేసింది. ప్రజాక్షేత్రంలో అభాసు పాలయ్యింది. జీవితాంతం బీసీల హక్కుల కోసం కొట్లాడే సంఘాలు నాయకులకు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.. మనకు అనేక మంది న్యాయనిపుణులు ఉన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. ఇది నిలిచేది కాదు.. ఇట్లా చేయడం బావ్యం కాదు, ఎవరిని మోసం చేస్తున్నారు అన్నారు. ఇది ఎడ్డి తెలంగాణ గుడ్డి తెలంగాణ కాదు.. ఇది ప్రతి ఇంట్లో చదువుకున్న పిల్లలు ఉన్నారు.. రాజ్యాంగం పట్ల అవగాహన ఉంది.. చట్టం మీద అవగాహన ఉంది.. ఈ పని చేయవద్దు అని చెప్పారు. అయినా కొంతమంది సంఘాల నాయకులు సంఘాలు బిజెపి వ్యతిరేకిస్తుంది అని చెప్పి వాదన చేస్తున్నారు ఇది పసలేని వాదన అని అన్నారు.దేశం మొత్తంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి రెండే రెండు ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ వారు..

**ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే.**

నార్త్ ఈస్టర్ స్టేట్స్లో 90 శాతం ఉంటే 90% రిజర్వేషన్లు ఉన్నాయి.అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చెంపలు వేసుకుని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు.గాంధీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం జరగాలంటే గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్తులు గొప్పగా నడపాలి. 73, 74 వ రాజ్యాంగ సవరణ రాజీవ్ గాంధీ తీసుకొచ్చారు అని మర్చిపోతున్నారు. రెండేళ్లు అయినా ఎన్నికలు జరగలేదు
ఆరు నెలల్లోనే 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతామని చెప్పారు కదా. ఏం మొహం పెట్టుకొని ప్రజలకు ఓట్లు అడుగుతారు

**మహారాష్ట్రలో ఎన్నికలయ్యి గెలిచిన తర్వాత పదవులు పోయాయి.**

బీహార్ లో మా ప్రభుత్వము ఉంది కేంద్రంలో మా ప్రభుత్వం ఉంది, రిజర్వేషన్లను కోర్టు కొట్టివేస్తే ఏమి చేయలేకపోయాము. ఇంత చరిత్ర ఎదురుగా కనిపిస్తున్న ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నావు. ప్రజలను గోల్మాల్ చేసే ప్రయత్నం చేయటం మంచిది కాదు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వంచనకు పాల్పడకుండా, మోసం చేయకుండా, దగా చేయకుండా, 42 శాతంతో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను చట్టసభల్లో వివిధ పాత్రలు పోషించాను. ఫ్లోర్ లీడర్ గా, మంత్రిగా పనిచేశాను. ఎప్పటికైనా ప్రజలకు తోడుగా అండగా ఉండేవాళ్ళం మేము.
పదవుల కోసం పెదవులు మూసే వాళ్ళం కాదు.
నా క్యారెక్టర్.. కమిట్మెంట్.. ఫైటింగ్ నేచర్ నాది.
పక్కా ప్రజల పక్షాన్ని ఉంటాను.
ఎక్కడ ఎవరు సమ్మెలు చేసినా, ధర్మ యుద్ధం చేసిన, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేది మేము. మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ మా తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాం. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతున్నాం.25 ఏళ్లుగా నేను హుజురాబాద్ లో ఉన్నాను. కొత్తగా రాలేదు.ఇప్పటివరకు జరిగిన ఏ ఎన్నికల్లో ఆయన గెలుపు మాదే. సముద్రమంత బలగం ఇక్కడ నాకు ఉంది.
నేను బిజెపిలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి.. 25 ఏళ్లుగా నాతోపాటుగా ఉన్న వాళ్ళని గెలిపించుకునే బాధ్యత నా మీద ఉంది. సర్పంచులు గా ఎంపిటిసిలుగా జెడ్పిటిసిలుగా పని చేసే వారిని గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
ప్రజలకు కాలుకు ముళ్ళు విరిగితే పంటితో మీకే విధంగా సర్వీస్ చేస్తానని మరోసారి హుజూరాబాద్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ లక్ష్మి ప్రభాకర్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 10..
మండల చెందినకడారి ఎల్లయ్య 80 అనారోగ్యం తో మరణించగా ఆకుటుంబాన్ని మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ లక్ష్మి ప్రభాకర్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.మృతుడు గతంలో స్థానిక గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు ఈ క్రమంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించాడు.వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో మినుముల వెంకట్ రెడ్డి,కడారి రవి, బిర్రు సతీష్, కడారి ఐలయ్య,కడారి మహేందర్, శగా



శంకర్,కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగులను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్




జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ తపాలా దినోత్సవం పురస్కరించుకొని పోచారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటాద్రి టౌన్ షిప్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న బిపిఎం నంద కిషోర్, పోస్ట్ మెన్ లు జితేందర్,సౌజన్య లకు ఎండనక, వాననక ప్రతి క్షణం ప్రజలకు సమాచారం అందింస్తున్న వీరిని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శుక్రవారం శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని ముందుకు కొనసాగుతుంది.లక్షలాది మంది ఉద్యోగాలు కల్పిస్తూ ప్రజలకు ఉత్తరాలు చేరవేయడం కాకుండా,పొదుపు, భీమా సౌకర్యాలు కల్పిస్తుంది.పాస్ పోర్ట్, ఆధార్ కార్డ్ సేవలు,లైఫ్ సర్టిఫికేట్, స్పీడ్ పోస్ట్, లాజిస్టిక్ సేవలు అందిస్తుంది. ప్రైవేట్ కొరియర్ సర్వీసుల కంటే తక్కువ ధరకు పార్సిల్స్, అందించడంలో తపాలా ఉద్యోగుల సేవల అనిర్వచనీయం. కావున తపాలా ఉద్యోగులను గౌరవించడం, వారికి సముచిత స్థానం కల్పించడం ప్రజల బాధ్యత గుర్తించాలని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,ఎం.రాజనర్సు,సర్జిత్ సింగ్,బంగారి మల్లయ్య,సత్యనారాయణ,,ప్రతాప్ సింగ్,రామిరెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతో సంపూర్ణ ఆరోగ్యం




కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/10 అక్టోబర్/ అక్షరం న్యూస్:

అనవసర ఆలోచనలకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్, చుంచుపల్లిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలి, ఒత్తిడి, మరియు ఆందోళనల కారణంగా చాలా మంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పనివత్తిడి, నిద్రలేమి, ఆరోగ్య అలవాట్లు మార్పులు, విచారణ, మానసిక స్థితి మార్పులతో మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని సుజాత నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి .రమేష్ అన్నారు. చిన్నచిన్న సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పురుషోత్తం రావు, పి.నిరంజన్ రావు, సాహితీ పాల్గొన్నారు.



# 17 ఏళ్లుగా సదాశయ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం





- అవయవ దానాలపై అసెంబ్లీలో చర్చిస్తా
- నా తమ్ముడి నేత్రాలను కూడా దానం చేశా
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్
- అవయవ దాతల కుటుంబాలను సన్మానించిన ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలోని సిమ్స్ మెడికల్ కాలేజీలో గురువారం సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అవయవ దాతల కుటుంబాలను శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సదాశయ ఫౌండేషన్ గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తూ, ఎందరో బాధితుల్లో వెలుగులు పంచుతున్నారని, అలాగే శరీరదానాలతో వైద్య విద్యా పరిశోధనకు తోడ్పడుతూ గొప్ప సామాజిక సేవ చేస్తున్నారని ప్రశంసించారు. తన తమ్ముడు శైలేందర్ కూడా గుండెపోటుతో మరణిస్తే, కుటుంబ సభ్యులను ఒప్పించి, తమ్ముడి నేత్రాలను దానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శరీర అవయవ నేత్ర దానాలను చేసిన కుటుంబ సభ్యులను శాలువా మెమొంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాలను కార్యక్రమానికి వచ్చిన దాతల కుటుంబాలు ఆమోదించగా, స్పందించిన ఎమ్మెల్యే తప్పనిసరిగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో, చనిపోయిన ప్రతి ఒక్కరు అవయవ శరీర నేత్ర దానాలను చేసే విధంగా చట్టం చేయుటకు తనవంతు కృషి చేస్తానని, సదాశయ దేషన్ కార్యాలయం కొరకు సింగరేణి సి %డ% యం డి గారితో మాట్లాడతానని, గంగానగర్ సమీపంలో ఒక షెల్టర్ నిర్మిస్తామని, ఇందులో ఇతర అకాల మరణం చెందిన ఆప్తుల అంత్యక్రియలు చేసుకోవడానికి, ఇంటి సౌకర్యం కూడా లేనివారు తాత్కాలికంగా ఉపయోగించుకునేలా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక నేత్ర సేకరణ కొరకు టెక్నీషియన్ కొరత గురించి మాట్లాడుతానని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంటె మెరుగైన ప్రోత్సాహకాలను తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, హెచ్ఓడీలు డాక్టర్ అరుణ, డాక్టర్ శశికాంత్ కిరాగి, డాక్టర్ రణధీర్ తోపాటు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి.శ్యామ్ సుందర్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ మేనేజర్ కిషన్ రెడ్డి, వాసన్ ఐ బ్యాంక్ మేనేజర్ అరవింద్ కుమార్, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, రామగిరి లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, లయన్ త్రివేది, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, చంద్రమౌళి, వాసు, దళపతి, శంకర్రావు, నరహరి, పృథ్వీరాజ్, కనకయ్య, వేణు, రాజు, సతీష్, కవిత, అనంతరాములు, మహేందర్ రెడ్డి, రమేష్, రాజు, ప్రభాకర్, టి.వాసుదేవ్ కుమార్, రాజకనకయ్య, సమ్మయ్య, బోళ్ళ చంద్రశేఖర్, రఘురాం, శారద, అన్నపూర్ణ, శంకర్ వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.



### రైతు మనసు గెలిచిన ఎమ్మెల్యే సతీమణి...

# పొలంలోకి అడుగుపెట్టిన మనాలి ఠాకూర్





జతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గురువారం సందర్శించి రైతుల మనసు గెలుచుకున్నారు.

రైతులతో మమేకమై, వారితో పాటు పొలంలో అడుగుపెట్టిన ఆమె, స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పంటపనుల్లో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, పంటల సాగు పరిస్థితులను దగ్గరగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా

**మనాలి ఠాకూర్ మాట్లాడుతూ %-**

%"రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు కష్టమే దేశానికి బలం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి రైతు కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నాము. రైతుల కష్టాలు మా కుటుంబానికి కూడా ఆత్మీయమైన అంశం," అని తెలిపారు.ైతులు తమ సమస్యలను వివరించగా, ఆమె వాటిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు ఆమెను ఆత్మీయంగా ఆహ్వానించి, ఆమె రైతుల పట్ల చూపిన మమకారాన్ని ప్రశంసించారు.





## బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా బీజేపీ ఆందోళన



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు పాలకుర్తి మండల కేంద్రంలోని బసంత్ నగర్లో ఆందోళన నిర్వహించారు. మండల బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.పాలకుర్తి మండలం బిజెపి అధ్యక్షులు మెరుగు నరేష్మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను నిర్లక్ష్యం చేస్తోందని, అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. బీసీ నాయకత్వాన్ని అణచివేస్తున్న సీఎం తీరునుప్రతి ఒక్క బేసిబిడ్డ ఖండించాలని తెలిపారుఈ సందర్భంగా పార్టీ నేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ బీసీ రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు పరికిపండ్ల రాము గారు. కొమరే లక్ష్మణ్ . జట్పాట్ తిరుపతి .గండికోట కుమార్ .మబ్బు సాయి కిరణ్. ప్రశాంత్. సారయ్య. అఖిల్. తిరుపతి . లతో పాటు అధిక సంఖ్య లో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ!




జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి సెంటర్లో సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ను శుక్రవారం సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ 2025 అక్టోబర్ 14, 15 తేదీలలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలలో మున్సిపల్ రంగంలోని కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పైన గత మూడు సంవత్సరాలుగా చేసిన కృషి, పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడంతో పాటుగా నూతన కమిటీ ఎన్ను కుంటారు. మహాసభలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్లు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ గారలతో పాటు అనేక మంది రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు. రెండు రోజులు జరుగనున్న ఈ మహాసభలను జయప్రదం చేయడానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, అధికారులు మరియు శ్రేయోభిలాషులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి మహాసభల జయప్రదానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, మున్సిపల్ నాయకులు లక్ష్మయ్య, రాజు, రాణి, లక్ష్మణ్, దేవమ్మ , లక్ష్మి తదితరులతో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

- **ఖైరతాబాద్ అబ్జర్వర్ గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/10 అక్టోబర్/ అక్షరం న్యూస్:

తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు. ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు. 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది. ఇందులో ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది. ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు. ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్, టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు. ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యుమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి, అధిష్టానానికి అందజేయనున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/10 అక్టోబర్/ అక్షరం న్యూస్:

ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కార్మిక్ సంఘ అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి కార్యదర్శిగా సాగర్ రాజు ఎన్నిక







జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఇటీవల ఎన్టిపిసి రామగుండంలో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన బిఎంఎస్ అనుబంధఎన్టీపీసీ కార్మిక సంఘ అధ్యక్షుడిగా ఒకే భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్ సాగర్ రాజు కోశాధికారిగా సిహెచ్ సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో విజయోత్సవ సభ, వార్షిక సాధారణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బి ఎం ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సెంట్రల్ ఎన్బిసి మెంబర్ ఎస్ మల్లేశం అడిషనల్ ఎంబీసీ మెంబర్ రామ్నాథ్ గణేషన్ హాజరయ్యారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షుడు కె. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. మొదటి సంవత్సరానికి గాను కె. భాస్కర్ రెడ్డి అధ్యక్షుడిగా, ఎన్. సాగర్ రాజు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అడిషనల్ జనరల్ సెక్రెటరీగా సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు.నూతన కమిటీలో జి. ఉపేంద్రమణ్య రెడ్డి సలహాదారుగా, జి. మహేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. వైస్ ప్రెసిడెంట్లుగా ఈ. రావిందర్, కె. శ్రీకాంత్, ఎం. దేవి, వి. రాములు, డి. కథరయ్య, బుర్రా శ్రీనివాస్, బి. బలయ్య, రవిందర్ గుగులోత్, బడే అంజయ్య, బొద్దుల శ్రీనివాస్, టి. వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు.ప్రధాన కార్యదర్శుల విభాగంలో ఎన్. సాగర్ రాజు ప్రధాన కార్యదర్శిగా, సి. రంజిత్ కుమార్ ఉప ప్రధాన కార్యదర్శిగా, సిహెచ్ సత్యనారాయణ రెడ్డి అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇతర కార్యదర్శులుగా పోగుల స్వామి, జి. ప్రేమలత, బి. సత్య ప్రసన్న కుమార్, దువ్వాల నర్సయ్య, డి. నరసింహ రెడ్డి కే సత్తయ్య గాండ్ల కొమురయ్య బి విజయ్ కుమార్ బి రాజమల్లు భీమేశ్వరరావు బి మంజి నీ ఎంపిక చేశారు.వెల్ఫేర్ సెక్రటరీగా ఏ. వెంకటారామయ్య, ఆఫీస్ సెక్రటరీగా కె. దిలీప్ కుమార్, ట్రెజరర్‌గా బి. రాజశేఖర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బి. శంకరయ్య, కె. రవి, బి. సౌజన్య, ఎస్. దీపికా ఎంపికయ్యారు.

సభలో నూతన కార్యవర్గ సభ్యులకు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని నూతన కమిటీ సంకల్పబద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎన్బిసి మెంబర్ మల్లేశం మాట్లాడుతూ ఈ విజయం పదంపర ఎంపిటిసి వ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు. గుర్తింపు సాధించిన బిఎంఎస్ కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు బండారి కనకయ్య పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి కాంట్రాక్టు కార్మికుల ఒప్పందాలు అమలు కావడం లేదని బి ఎం ఎస్ ఎన్టిసి మెంబర్‌కు వినతి పత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి యాజమాన్యంతో కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు గతంలో చేసుకున్న ఒప్పందం సక్రమంగా అమలు చేయడం లేదని బి ఎం ఎస్ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు సుంకరి మల్లేశం ఎన్ బి సి మెంబర్ మరియు ఆల్ ఇండియా బి ఎం ఎస్ ఉపాధ్యక్షులు నీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్టిపిసి రామగుండం కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ (బి ఎం ఎస్) అధ్యక్షులు బండారి కనకయ్య ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం యూనియన్ ముఖ్య సభ్యులు గుడిపాటి తిరుపతిరెడ్డి, దాసరి రాజ్ కుమార్ లెక్కల పవన్,కంద లోకనాథన్ మరియు కార్మికులు రామగుండం ఎన్టిపిసి వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు మరియు యాజమాన్యంతో గతంలో జరిగినటువంటి ఒప్పందాల లో కొన్ని అంశాలను అమలుపరచకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నందువలన సుంకరి మల్లేశం సార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే డిపెండెంట్ కార్మికులకు నాన్ ఐఇ 1 నాన్ ఐఇ 2 క్యాటగిరి లను తొలగించి పూర్తి అలవెన్స్ ఇప్పించుటకై విజ్ఞప్తి మరియు 15 సంవత్సరాలు సీనియారిటీ గల కార్మికులకు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేయడమైనది మరియు ఐటిఐ డిప్లమో క్వాలిఫికేషన్ ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులకు సెమీస్కిల్డ్ నుండి హైస్కిల్డ్ అగ్రిమెంట్ ప్రకారం అమలుపరచ గలరని విజ్ఞప్తి చేయటం జరిగినది మరియు కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశంలోనే కాకుండా ఎక్కడైనా ఎటువంటి ప్రమాదం సంభవించిన కార్మికునికి ప్రమాద బీమా వర్తింపచేయుటకై మనవి చేయడం జరిగినది మరియు కాంట్రాక్ట్ కార్మికులు పదవి విరమణ పొందినటువంటి కార్మికులకు జీవన భృతి కోసం నూతనంగా 10 లక్షల రూపాయలు గ్రాట్యూటీ కింద అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది ఇట్టి విషయాలపై సానుకూలంగా స్పందిస్తూ యాజమాన్యంతో చర్చించి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 10 అక్షరం న్యూస్:

బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతుందని బీసీలను మరోసారి మోసం చేసిందని బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ బి సి రిజర్వేషన్ పైన సుప్రీం కోర్టు జి ఓ 9 ప్రకారం స్టే విధించడం పైన కాంగ్రెస్ నాయకులు బిజెపి ని తప్పు పట్టడం సరికాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అన్నారు. జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఉప్పుల కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయడం లో విఫలం అయ్యింది. ప్రజలకు బోనస్ ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు. వికలాంగుల పెన్షన్స్ నాలుగు వేలు పెంచలేదు. ఆర్ టీ సి 50 శాతం పెంచి ప్రజలకు భారం చేశారు. ఇలాంటి హామీలను నెరవేర్చలేదు కాబట్టి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఈ బి సి రిజర్వేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఎప్పటికయినా ప్రజలు బి జె పి కి అధికారం ఇస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్. జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఉప్పుల కుమార్. ఉపాధ్యక్షులు పిల్లల మర్రి రాములు. నాయకులు రేగుల రాజకుమార్. తోట శ్రీధర్. గరిడే కిషన్. నాగరాజు. తదితరులు పాల్గొన్నారు..

## తన సొంత ఖర్చులతో చెరువు కాలువను మరమ్మతులు చేపట్టిన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బూర యాదగిరి

- ఆనందం వ్యక్తం చేసిన రగుడు గ్రామ రైతులు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన ఒకటో వార్డు రగుడు గ్రామం లో మైసమ్మ కుంట చెరువు కాలువకు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు బూర యాదగిరి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా బూర యాదగిరి మాట్లాడుతూ ఇది మొత్తం 11ఎకరాల ఎనిమిది గంటల విస్తీర్ణతతో ఉన్నదని ఈ చెరువు పూర్తిగా నిండితే దీని కింద దాదాపు 130 ఎకరాల ఆయకట్టు సస్యసామలం అవుతుందని అన్నారు. వేసవికాలంలో కూడా పంటలు పండుటకు ఈ చెరువు మూల దారం అవుతుందని ఈ చెరువు నిండితే దాదాపు 50 నుండి 70 మంది రైతుల పంటలు శేషశ్యామలముగా ఉంటుందని అన్నారు. ఈ ప్రధాన కాలువ లో పూర్తిగా మట్టితో కూడుకపోయి తుమ్మ చెట్లతో ఏకువగా పెరగడంతో అట్టి కాలువలోకి ఒక్క నీటిచుక్క కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆ కాలువ నుండి వచ్చే వర్షపునీరు ప్రక్కన ఉన్న పత్తి చేనులోకి చేరడంతో పత్తి పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. ఇట్టి విషయాన్ని నష్టపోయిన రైతులు నా దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో జెసిబి ద్వారా కాలువను మరమ్మతులు చేపించానని అన్నారు. నిన్నటి రోజు వర్షానికి చెరువులోకి నీరు చేరడం తో రగుడు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## 15 కోట్లతో ఎన్ టి పి సి లో రోడ్లు, డ్రైనేజ్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

- ప్రజలందరి కోసమే ఈ అభివృద్ధి పనులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

టెంపరరీ టౌన్షిప్ లోని మిలీనియం హాలలో శుక్రవారం సాయంత్రం మేడిపల్లి సెంటర్ కృష్ణానగర్ ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వ్యాపారులతో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ భాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హాజరైన వ్యాపారుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ౦ సుమారు 15 కోట్ల తో ఎన్టిపిసి రోడ్లు, డ్రైన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని అన్నారు.'రామగుండం ప్రాంత అభివృద్ధి దిశగా మీరు అందిస్తున్న సహకారం నాకు ఎంతో ప్రేరణ కలిగిస్తోంది. ఎన్టిపిసి రోడ్ల వెడల్పు పనుల విషయంలో అందరూ చూపుతున్న మద్దతుకు హృదయపూర్వక ధన్యవాదాలు," అని తెలిపారు.అలాగే, ఎన్టిపిసి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సర్వీస్ రోడ్లు మరియు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా సౌకర్యాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల వెడల్పులో కొందరికి ఇబ్బంది కలుగుతున్నప్పటికీ అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి గట్ల రమేష్ ముస్తఫా ఏ బి సి రెడ్డి భరత్ గౌడ్ పాల్గొన్నారు. పలు ఏరియాలో నుంచి వ్యాపారులు మనోజ్ కుమార్ అగ్రవాల్ శ్యామ్ రావి కంటి ప్రసాద్ మహేందర్ రావు టి పద్మ కత్తెనమల్ల రమేష్ కాంట్రాక్టర్లు దాడి శ్రీనివాస్ మధుకర్ మచ్చ కృతి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు, కార్మికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వీది కుక్కల దాడిలో రూ.40 వేల విలువైన ఏడు మేక పిల్లలు మృతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 10:

ఇంటి వద్ద కొట్టంలో ఉన్న ఏడు మేక పిల్లలపై వీది కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని పొట్టిగుబ్బడి తండాలో శుక్రవారం చోటు చేసుకుంది. పొట్టిగుబ్బడి తండాకు చెందిన బానోతు జయరాం తన ఇంటి వద్ద ఉన్న కొట్టంలో ఏడు మేక పిల్లలను వదిలేసి పెద్ద మేకలను మేపుక రావడానికి బయటకు వెళ్లాడు. ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో మేక పిల్లలపై వీది కుక్కలు మూకువ మ్మడిగా దాడి చేయడంతో ఏడు మేక పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి, మేక పిల్లల మృతితో సుమారు రూ.40 వేలనష్టం వాటిల్లినట్లు బాధితుడు బానోతు జయరాం రోదిస్తు తెలిపాడు.. మేకల పెంపకంతోనే జీవనోపాధి పొందుతున్న బాదితుడికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్, రాంనగర్ లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం పలు కుటుంబాలను పరామర్శించారు. సీనియర్ నాయకుడు జక్కుల ఆశాలు కుమారుడు ఇటీవల మృతి చెందగా, దాంక లింగయ్య భార్య ఓదెమ్మ మృతిచెందగా, ఎరుకలి లింగయ్య అత్తమ్మ పోచమ్మ మృతిచెందగా, గడ్డం సదానందం భార్య రాజేశ్వరి మృతి చెందగా, కొండపర్తి రఘురాములు భార్య కమలమ్మ మృతి చెందగా, సీనియర్ నాయకులు పీట్ల రాజయ్య, పీట్ల రవి తల్లి సాయమ్మ మృతి చెందగా, యువజన నాయకుడు అల్లి రమేష్, సింగరేణి ఉద్యోగి అల్లి తిరుపతి తండ్రి అల్లి మల్లయ్య మృతి చెందగా, సీనియర్ నాయకులు ముక్కర శంకర్, ముక్కెర చిన్న గౌడ్ తండ్రి ముక్కెర లక్ష్మయ్య, తల్లి సుశీలమ్మ మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. మాజీ వార్డు మెంబెర్ పంజా నర్మద అరుణ్ చెయ్యి విరగగా పరామర్శించారు. గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూదరి. సత్యనారాయణ,కాపారబోయిన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజా సంపత్, సందవేనా కుమార్,బర్ల శ్రీకాంత్, పెంచాల అభిలాస్,

ముక్కెర.కుమార్,పబ్బా మొగిలి,జంగేటి కుమార్,బోగే సతీష్,ముక్కెర సతీష్,ముడుసు నరసయ్య,దాసరి మల్లి,జంగేటి సత్తయ్య,మండలి శంకర్,ముడుసు రమేష్, ధర్మల సాయి చరణ్,బర్ల కుమార్ పాల్గొన్నారు.

## సీజేఐ పై దాడి అమానుషం అంబాల కుమార్



ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 10(అక్షరం న్యూస్)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని అంబేద్కర్ యువజన సంఘ%శీ% జిల్లా నాయకులు అంబాల.కుమార్ అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం ఓదెల మండలంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ. భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐగవాయిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను చట్ట ప్రకారం శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారుసనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టుప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపైజరిగిన దాడి అని తెలిపారు. ఈ ఘటన వెనుక మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగాకనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో వీరిని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని, ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు, భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ ఎస్ ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.

## బీసీలకు తీరని అన్యాయం

- ఈ నెల 14న రాష్ట్ర బంద్ :
- బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -10(అక్షరం న్యూస్ )

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై గురువారం హైకోర్టు స్టే విధించడంపై బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈ డుగురాల సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్ మండిపడ్డారు. బలహీనమైన జీవో నంబర్ 9 జారీ చేసి సీఎం రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని వారు ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల బీసీ వర్గాలకు అన్యాయం జరిగిందని, దానికి బాధ్యతగా సీఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు

బీసీలకు న్యాయం చేయాలన్న హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పింది. హైకోర్టు ముందే నిలబెట్టుకోలేని విధంగా జీవో రూపొందించడం బీసీ హక్కుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం" అని విమర్శించారు. ప్రధాన పార్టీలపై తీవ్రస్థాయిలో అసంతృప్తిని వ్యక్తం చేశారు బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈ నెల 14వ తేదీన రాష్ట్ర బంద్ పిలుపు ఇవ్వడం జరిగిందని, కావున జిల్లా, మండల, కేంద్రంలో బీసీ నాయకులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బంద్ సమయంలో పార్టీ కార్యకర్తలు, బీసీ సంఘాలు శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సెంటినరీ కాలనీలో యువకుని దారుణ హత్య..

- వివాహిక సంబంధమే కారణమా..?





రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 10 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సీ-2 200 క్వార్టర్లో ఐకెపి ఎపిఎం కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం కోట చిరంజీవి(38) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. న్యూమారేడుపాక పోతనకాలనీకి చెందిన చిరంజీవి మీసేవ నిర్వాహకుడు. సెంటినరీకాలానీలోని ఐకేపీ కార్యాలయానికి రాగా ఆ కార్యాలయానికి వచ్చిన ముగ్గురు దుండగులు రాళ్ళతో కొట్టిచంపినట్లు సమాచారం. మృతుని భార్య చనిపోగా వేరే అమ్మాయితో వివాహిక సంబంధం ఉండటం వలన సన్నిహితంగా ఉంటున్న కారణంగా హత్య చేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలుస్తాయి. ఘటన స్థలాన్ని రామగిరి పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఎస్జీటీ పోస్టులను తగ్గించడం సరికాదు

**ఇల్లందకుంట మండల ఎస్జీటీ ఫోరం విజ్ఞప్తి**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటువంటి ఎస్జీటీ పోస్టులను భర్తీ చేయకుండా , మిగులుగా ఉన్నాయనే ఉద్దేశంతో ఎస్జీటీ పోస్టులను తగ్గించి వాటి స్థానంలో ఉన్నత పాఠశాలలో 1803 పిఈటీ పోస్టులుగా, 260 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులకు కేటాయించాలనే ప్రతిపాదనను ఇల్లందకుంట మండల ఎస్జిటి ఫోరం వ్యతిరేకిస్తుంది అన్నారు. ఈ నిర్ణయం ప్రాథమిక విద్యను బలహీనపరిచే ప్రమాదం ఉందని పేర్కొన్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం జరుగుతున్నదని ఎస్జిటి పోస్టులను కుదించడం వలన ఎఫ్ఎల్ఎన్ లో విద్యార్థుల సామర్థ్యాలు ఎలా మెరుగవుతాయని అన్నారు. ఎస్జీటీ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎక్కువగా ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయని, వీరు 18 సబ్జెక్టులను ఎలా బోధిస్తారని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో పోస్టులను కుదించడం వలన హై స్కూల్ కు వచ్చే విద్యార్థులకు ఎలా విద్యా ప్రమాణాలు మెరుగుగా ఉంటాయో ఆలోచించాలని అన్నారు. రీజినల్ స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రాథమిక పాఠశాలలోని నాలుగో తరగతి విద్యార్థుల నుంచే అడ్మిషన్ తీసుకుంటారని కావున ప్రతి ప్రాథమిక పాఠశాలలో పి ఈ టి పోస్టును కేటాయించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ ఎస్జిటి ఉపాధ్యాయులు సార్ల సంపత్, జి ప్రకాష్, వరలక్ష్మి, కృష్ణమూర్తి ,సాంబయ్య, పి. రాములు,%ణ%. ఆనందం, %ఎ%. శ్రీనివాస్, ఏ. అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ జి టి ఫోరం డిమాండ్స్ :-**

1. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్నీ కేటాయించాలి.
2. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టును సృష్టించాలి.
3. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పి ఈ టి పోస్టును కేటాయించాలి.
4. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎస్జీటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

## దశదిన కార్యక్రమంలో.. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 10 అక్షరం న్యూస్:

మండలంలోని లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి తల్లి బండ ప్రమీల ఇటీవల మరణించిన విషయం అందరికీ తెలిసిందే శుక్రవారం రోజున బండ రవీందర్ రెడ్డి తల్లి దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మిర్జంపేట మాజీ ఎంపీటీసీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి హాజరయ్యారు బండ ప్రమీల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రామ్..ఆంధ్రా కింగ్ మూవీ

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణెళిష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాకి వివేక్ / మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది.

## విద్యుత్ సరఫరా కు అంతరాయం వినియోగదారులు గమనించగలరు

పెద్దపల్లి, టౌన్ అక్టోబర్ 10 (అక్షరం న్యూస్):

పెద్దపల్లి పట్టణంలోని గుండంకట్ట 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం కలగనుంది. ఈ నెల 11వ తేదీ (రెండవ శనివారం) ఉదయం 9:00 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ అంతరాయం అమర్‌నగర్, మసీదు ఏరియా, అయ్యప్ప టెంపుల్ ఏరియా, బస్టాండ్ ఏరియా, శాంతినగర్, సాగర్ రోడ్, తిలక్ నగర్, జెండా చౌరస్తా మరియు చందపల్లి గ్రామ పరిధిలో ప్రభావితం కానుంది. వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అసౌకర్యానికి చింతిస్తున్నామని విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ ఎం. జగదీష్ (శాంతినగర్/%ూణూా% టౌన్-2) తెలిపారు.

## కుడా చైర్మన్‌ని సన్మానించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

హన్మకొండలో కాకతీయ అర్బన్ డెవల్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి ని వారి కుడా ఛాంబర్ లో మర్యాదహపూర్వకంగా కలిసిన మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్,ఉప్పుల అమరేందర్ రెడ్డి, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న జన్మదిన వేడుకలు



పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 10 (అక్షరం న్యూస్):

ధర్మారం మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కేక్ కట్ చేసి, చైర్మన్ వీరన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి వికలాంగుల సంఘం మండల శాఖ గౌరవ అధ్యక్షులు ఎనగంటి గంగయ్య, అధ్యక్షులు గుమ్మడి రమేష్, ఉపాధ్యక్షులు ధరవేణి అంజయ్య, ప్రధాన కార్యదర్శి చేపూరి శేఖర్, సలహాదారు కొత్తకొండ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఎల్తూరి మల్లేశం, కందుకూరి విశ్వరూప చారి, జాడి స్వామి, కాలువ తిరుపతి, శ్రీనివాస్ తదితరులు హాజరై చైర్మన్ వీరన్న గారి సేవా తత్వాన్ని కొనియాడారు. వికలాంగుల అభ్యున్నతికి వీరన్న చేస్తున్న కృషి ప్రేరణదాయకమని వారు పేర్కొన్నారు.

## సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై డి ఎల్ పి ఓ విచారణ...



కరీంనగర్/ఇల్లందకుంట /అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో తాజా మాజీ సర్పంచ్ వంగాడెత్తుల వెంకటస్వామి అవినీతికి పాల్పడ్డాడని ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదెలు గత నెల 22న జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డిఎల్పిఓ పాత శ్రీనివాస్ సీతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెల,తోపాటు పలువురు మాజీ వార్డు సభ్యుల నుండి అవినీతి ఆరోపణలకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటస్వామి నుండి అవినీతి ఆరోపణలపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డి పి ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణల వివరాలను సైతం పరిశీలించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశామని పూర్తిస్థాయిలో రికార్డును పరిశీలించిన మీదట నివేదికను జిల్లా కలెక్టర్ , డిపిఓ కు అందజేయనున్నట్లు చెప్పారు.



# రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -10(అక్షరం న్యూస్ )

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, ల ద్వారా సెంటర్ల ను ప్రారంభించమని పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సయ్య అన్నారు శుక్రవారం ముస్తాబాద్ మండలం లోని పోతుగల్, గూడూరు, గూడెం, కొండాపూర్ గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై వారితో,తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యెల్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని పిలపునిచ్చారు. పండించిన ప్రతి వరి గింజ ధాన్యము ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు వరి కోతలు పూర్తిస్థాయిలో మొదలు కాకముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి వరి గింజ కొనుగోలు చేస్తుందని మద్దతు ధర చెల్లిస్తుందని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు





ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు,చెల్లిస్తారని తెలిపారు ఈ కార్యక్రమం లో

మార్కెట్ కమిటీ చైర్మన్ తలరి రాణి నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి

ఎంపీడీఓ పుట్టి లచ్చలు, ఏపీఎం కల్యాణి ,ఏ ఓ,,సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏ లు, మాజీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి, నాయకులు రైతులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,,హమాలీలు పాల్గొన్నారు

# పెన్షనర్స్ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

### రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్

### - జమ్మికుంటలో భారీ ధర్నా..




కరీంనగర్/జమ్మికుంట/ అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపుమేరకు జమ్మికుంట బ్రాంచి ఆధ్వర్యంలో బారీ ఎత్తున దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లు అయినటువంటి పెన్షన్ వాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలి,అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలి. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో రాబోవు కాలంలో వంతుల వారిగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్ పి డబ్ల్యూ ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్దరించాలని, పెన్షనర్ల న్యామైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభద్ర స్వామి నాతోపాటు 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ జి టి ఉపాధ్యాయ పోస్టుల తగ్గింపును వ్యతిరేకిస్తున్న నిరసన తెలిపిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 10/అక్షరం న్యూస్:

ఎస్ జి టి ఉపాధ్యాయుల పోస్టులను తగ్గించడానికి నిరసిస్తూ స్థానిక ఎం ఆర్ సి భవనం ముందు ప్రాథమిక స్థాయి పాఠశాల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలోని ఎస్ జి టి సర్ ప్లేస్ పోస్టులను తగ్గించి హై స్కూల్ లో పి ఈ టి పోస్టులు ఇస్తూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ఏజీటీ పోస్టులను తగ్గిస్తుందని అన్నారు. మేము డిమాండ్ పెట్టిన తరగతికి ఒక ఉపాధ్యాయున్ని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్‌ఎం ఇవ్వాలని కోరుతు ఇలాంటి ప్రయోగాల వల్ల ప్రైమరీ పాఠశాల ఉనికిని కోల్పోవడం కోసం ప్రభుత్వం చర్యలకు పాల్పడడం చాలా దారుణమైన విషయమని, విద్యా వ్యవస్థలో ప్రాథమిక దశ చాలా ప్రాముఖ్యమైనది, ఇంటి నిర్మాణానికి పునాది ఎంత గట్టిదో విద్యలో ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని పోస్టులు మంజూరు చేసి ప్రాథమిక పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని అదే విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రాథమిక తరగతిలో పూర్వ ప్రాథమిక తరగతుల అనుమతిని కేటాయించాలని, ఈ సంవత్సరం కొన్ని పాఠశాల కేటాయించడం అది ప్రతి పాఠశాలకు పూర్వ ప్రాథమిక ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ తప్పనిసరి అయితేనే మన ప్రాథమిక పాఠశాలలో బలోపేతం ఉంటుందని, ప్రతి తల్లిదండ్రులు మూడు రెండు మూడు సంవత్సరాలకే ప్రవేట్ పాఠశాలకు పంపిస్తున్న తరుణంలో మూడు సంవత్సరాలు ప్రైవేట్ పాఠశాలలకు అలవాటు అయిన వ్యక్తి మరి ఆరు సంవత్సరములు నిండగానే ఒకటో తరగతికి ఏ విధంగా మళ్లీ వస్తాడు ఒకసారి ప్రభుత్వము ఆలోచన చేసి సర్ ప్లేస్ ఉన్న ఎస్జీటీ పోస్టులను పిటి పోస్టులుగా మార్చకుండా ఉండాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటి ఐక్యవేదిక కన్వీనర్ గుడిమళ్ల బలరాం, సభ్యులు దెబ్బేట రవీందర్, డి. నాగరాజు, మేడుదుల నాగరాజు, కే. రాజిరెడ్డి కుమారస్వామి, విజయ్ ,సురేష్ ,రాజు, సారంగం, అంజన్ ప్రసాద్, ప్రసాద్ ,వేణుగోపాల్ ,తిరుపతి, రాహుల్, ప్రవీణ, రాణి, సంధ్యారాణి ,సంధ్య, శిరీష, సుమీర, హర్షియా, రాగిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.